





**Students casting their vote**

# కాకినాడ పిఆర్ కళాశాలలో మాక్ పోలింగ్

## రోజు మొత్తం కాలేజీలో ఎన్నికల ప్రక్రియపై అవగాహన
## ఉత్సాహంగా ఓట్లు వేసిన విద్యార్థులు




**కాకినాడ, జనవరి 24, విశాఖటుడే :** కాకినాడ పిఠాపురం రాజాస్ (పిఆర్) కళాశాలలో మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు మాక్ పోలింగ్ నిర్వహించారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మొబైల్ ఈవీఎం అవగాహన కేంద్రం ద్వారా సంబంధిత అధికారులు విద్యార్థులకి భారతదేశంలోజరిగే ఎన్నికలపై అవగాహన కల్పించారు. కళాశాల ఆవరణలో పోలింగ్ రోజున వినియోగించే ఈవీఎం యూనిట్, బ్యాలెట్ యూనిట్ మరియు వివి ప్యాట్ పనితీరుని విద్యార్థులకి ప్రత్యేక అధికారి సిహెచ్ ప్రసాదరావు వివరించారు. పోలింగ్ జరిగే రోజున ఓటరు యొక్క గుర్తింపు కార్డులను తనిఖీ చేసిన తర్వాత ప్రిసైడింగ్ ఆఫీసర్ ఓటు వేసేందుకై అనుమతిస్తారన్నారు. తొలుత ఆఫీసర్ బ్యాలెట్ యూనిట్ బటన్ నొక్కిన తరువాత పోలింగ్ గదిలో ఒకప్రక్కన రహస్యంగా ఏర్పాటు చేసిన ఈవీఎం యూనిట్ వద్దకి అనుమతిస్తారని ఆ యూనిట్లో అభ్యర్థులు, పార్టీ గుర్తులు ప్రదర్శించబడతాయని తెలిపారు. ఓటర్లు తమకి నచ్చిన అభ్యర్థి పక్కన ఉండే బటన్ ఒత్తడం వల్ల ఆ ఓటు ఆయనకే పడినట్లు పక్కనే ఉన్న వివి ప్యాట్లో ఏడు సెకండ్ల పాటు కనబడుతుందని, దీంతో ఓటింగ్ ప్రక్రియ పూర్తయినట్లేనని కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ ప్రసాదరావు వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అతి విలువైన, దేశం తలరాతని మార్చగలిగే శక్తి ఉన్న ఓటు హక్కుని వినియోగించుకోవడం కళాశాల స్థాయి నుండే అలవర్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగరపాలకసంస్థ ప్రతినిధులు బొడ్డు అర్జున్, పృధ్విరాజ్, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎన్ రాజేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.


ELECTRONIC VOTING MACHINE
INSTRUCTION MANUAL
PRESIDING
OFFICER
01.01.2012 08:47